# "సుభద్ర ప్రణయ యాత్ర"

రచన;
ఖైరి నరసింహము

★

కామేశం చాల తికమక అవస్థలోపడ్డాడు.

తాను ఎప్పుడు తన గది కిటికీ తలుపులు తెరుస్తే చాలు, ఆమె తన గది కిటికీదగ్గర ప్రత్యక్షం. ఇలాగు తాను ఎంతసేపు తన గదిలోవుంటే అంతకాలం ఆమె నిలబడి, తనవైపు చూడడానికి కారణం? ఏది ఎలాగయినా ఆమెను ఖచ్చితముగా అడిగి తెల్సుకోవడం ఉత్తమం అని భావించేడు. ఆ ప్రకారంగానే ఆమెదగ్గరకు వెళ్ళి నిలదీసి అడిగేడు. 'తరువాత'అనే ఆమె జబాబుతో తిరిగీ తన గదిలోనికి ప్రవేశించేడు.

కామేశం గదిలో ప్రవేశించిన రెండు గంటలకే తనమీద ఫిర్యాదువచ్చింది. తనతల్లి నిలదీసి అడిగింది. పాపం, పుణ్యం ఎరుగని తాను తెల్లమొహంవేసేడు. జవాబుచెప్పని కొడుకు వాలకంచూసి, తన సుపుత్రరత్నం ప్రతాపమని తల్లి కొడుకుతరపున ఆమెను ఊరడించింది.

తెల్లవారింది. సుభద్ర ఫిర్యాదుచేసి ఒక రాత్రి గడిచింది. ఆరాత్రి కామేశానికి ఏం నిద్రలేక, ఆ పాడుఫిర్యాదు అతన్నిరాత్రల్లా వేధించింది. ఆలస్యంగాలేచి మొహం కడుక్కొని తల్లిదగ్గరకు కాఫీ తీసుకొందుకు వెళ్లేడు.

"ఏంరా? కళ్ళు ఎంత ఎర్రగా వున్నాయో ఓమారు అద్దంచూసుకుంటే నీకు బోధపడుతుంది. ఇంకా ఆ పాడు ఆలోచనల్లో నిద్ర సరిగ్గా పట్టలేదా?" అంటూ కాఫీగ్లాసు కొడుక్కి అందించి, తిరిగీ వంటింట్లోనికి తన నిత్యకృత్యం పనులు చేసుకుందికి వెళ్ళింది.

తల్లిప్రశ్నకు జబాబు చెప్పకుండా కాఫీగ్లాసుతోసహా తన గదిలోనికి వచ్చేసేడు. కాఫీని అలాగే టేబిలుమీదపెట్టి తిరిగీ యథాప్రకారం రాత్రి ఎంత అవస్థపడ్డాడో అంతకన్నా తల్లిప్రశ్న అతనిహృదయాన్ని మరింత గాయపర్చింది. ఈ ఆడవాళ్ళని ఏమసాలో తనకు బోధపడలేదు. మగవాళ్ళని రేకెత్తిస్తారు. ఉసిగొల్పి కయ్యానికి కాలుదువ్వుతారు. తన్ను ఆ చూపులతో, తన వయ్యారపు చేష్టలతో బంధితుల్ని చేసింది. వాళ్ళు కామోద్రేకంలో మాట్లాడేమాటలు మర్చిపోతారు. ఒకభావనలో చూస్తూ, ఒకభావనలో మాట్లాడతారు.

పోనీ ఎందుకూ ఈ రభస, బెడద, అందోళన అని తలచి ఏ మగవాడయినా, ఆ ఆడదాన్ని నిలదీసి అడిగితే, వాళ్ళు అంతవరకూ అసలూసులే మర్చిపోయినట్టుగ, ఏమీ ఎరుగనట్టుగ ప్రవర్తించడమేకాక మీదుమిక్కిలి మొగవాళ్ళమీద ఆ నేరాలు తోస్తారు. వాళ్లు తప్పుకుందికే ప్రయత్నిస్తారు? ఇలాగే ఆమె 'సుభద్ర' తనపట్లప్రవర్తించడం కామేశానికి ఉరిపోసుకొని చావాలని బుద్ధిపుట్టింది.

ఆరోజు తాను కిటికీతలుపు తెరిచేసరికి సుభద్రచేసే చర్యలు అతనికి మర్చినా మరుపుకి రాలేదు. అందుకనే అతను పిచ్చెత్తిపోయి సుభద్రదగ్గరకువెళ్ళి అడిగేడు. ఎప్పుడయితే అతను ఆమెను అడిగేడో ఆమె తప్పుకుందికి ప్రయత్నించింది. సుభద్రచర్యలు తల్చుకున్నాడు. తాను పలుకరించకపోయినా ఆమె పలుకరించడం. తనకు కోపంవచ్చి కిటికీ తలుపులు వేసుకుంటే ఆమె ప్రేమపాటలు ఆలపించడం, ఇంకా...చిలిపిచేష్టలు ఆమె చేస్తుంటే పాపం అమాయకుడు తాను ఏమనుకోవాలి? ఎటువంటిస్థానం అతని హృదయంలో ఆమెకు యివ్వాలి? ఈ చర్యలకు ఉపోద్ఘాతం ఏమిటి?

సుభద్ర తన్ను ప్రేమిస్తుందనుకోవడం చాల పొరపాటు. వివాహిత తన్ను ప్రేమించడంలో అర్థంలేదు. అయితే ఆమె కాంక్షిస్తుందా? లేక కామిస్తుందా? ఈ ఉద్రేకభావాలు తన్ను పొందడంకోసమనే అతను భావించి, ఆరాత్రి ఆమెదగ్గరకువెళ్ళి అడిగేడు, 'తరువాత' అనే సున్నితమయిన జబాబుతో తప్పుకొని తరువాత తల్లితో ఫిర్యాదు చేసింది. తనలో దాగివున్న కోరికలులేపి, గిలిగింతలుపెట్టి తన్ను చెడ్డవానిగా చేసింది. తాను ప్రశ్నించినప్పుడు ఆమె ఎందుకు సూటిగా జబాబు చెప్పకపోవాలి. పాపం కామేశం కాఫీమాట మర్చిపోయి, ఉన్మత్త ఆవేశంతో నుదురును టేబిలుమీద వేసి కొట్టుకున్నాడు.

అనుకోకుండా హఠాత్తుగా సుభద్ర గదిలోనికి ప్రవేశించింది. భయపడుతూనే ఆమె ముఖంలోనికి చూసేడు. తనమీద ఫిర్యాదు చేసిన సుభద్ర తల్లి లేని సమయంచూసి తాను ఒంటరిగా ఉన్నప్పుడు గదిలోనికి సరాసరి తనదగ్గరకు రావడాన్కి కారణం తెలియక మరింత ఆశ్చర్యంతో అతను చూసేడు. గాని ఆమె ముఖంలో ఏభావమూ స్పష్టంగా కనిపించలేదు. శాంతంగా, ప్రశాంతంగా వుంది. టేబిలుమీదవున్న చల్లారిన కాఫీని తీసుకొని ఆమె వంటింట్లోనికి వెళ్ళి వెచ్చచేసుకొని అతనిచేతికి అందించింది.

రాత్రినుంచి యిప్పటివరకూ తను పడిన ఆవేదనకు, బాధకు సాక్ష్యాన్నిస్తూ కనపడిన అతని మొహం వికారం, ఎరుపుకళ్లు, నుదుటిమీద వాపు సుభద్రను, ఆమె దృష్టినుండి తప్పుకోలేకపోయేయి.

ఆమెలో అణగారిన వాంఛ తిరిగీ రేకెత్తింది. "ఏమండీ. ఏమైందీ నాకుచెప్పరూ?" అంది కామేశం పాలభాగంమీద మృదువుగా తాకుతూ.

ఈ స్పర్శ అతనిలో ప్రోత్సాహాన్నిచ్చింది. అతనిలో పశుత్వం పురికొల్పింది. ఈ శక్తిని అపటానికి తనదగ్గరున్న శక్తులన్నీ మాయమయిపోయాయి. ఆమె స్పర్శ అతనికి అత్యుత్తమస్థానాన్నిచ్చింది.

అతనికి వేరొక ప్రపంచకంలో ఉన్నట్టు తనగదిలో తాను ఉన్నట్టు మర్చిపోయేడు. కదులుతూ, రగులుతూవున్న సుభద్ర మెత్తని వ్రేళ్ళు అతన్ని పిచ్చెత్తించేయి. అతనిలో పశువు జోరబడింది. లొంగిపోయి చప్పున ఆమెను బలంగా తనవైపు లాక్కున్నాడు. ఆమె అతనిపడిలో పడిపోయింది. గట్టిగా ముద్దుపెట్టుకున్నాడు.

పవిత్రమైన ఆశయాలను ప్రకృతిశక్తులు ప్రతిఘటించకుండా వుండవు. వుండలేవు కూడా. చదువున్నా, సంస్కారం వున్నా, ఆ ముహూర్త సమయం ఆసన్నమైనప్పుడు పులుపూ, కారం తిన్న జీవి లొంగుతాడేమో?

ఇలాగు జరుగుతుందని సుభద్ర అనుమానించివుంటే ముందుగా చాలా జాగ్రత్త పడి వుండునేమో! తీరా ప్రమాదంలో ఇరుక్కున్నాక కాని ఆమెలో ఆలోచనలు పనిచేయలేదు. "తప్పుకాదూ..." అంటూ బలం కొద్దీ విడిలించుకొని బైటపడి వెళ్ళిపోయింది. ఆ వెళ్ళిపోవడంలో ఓమారు వెనక్కు చూసి, మొహంలో ఏ వికారంకాని, భావనకాని స్ఫురింపజేయకుండా తాపీగా వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళిపోవడం అతనికి తృప్తినిచ్చింది. హాయినిచ్చింది. ఆమెఅన్న ఆ ఒక్కమాట కఠినంగా అనకుండా వెళ్ళిపోవడం, వెళ్ళిపోతూ తిరిగీ ఆమె చూడడం అతన్ని తిరిగీ ఆలోచనల్లో ముంచెత్తేయి. ఫిర్యాదు చేసిన సుభద్ర తిరిగీ రావడం దేనికి? ఆశలు ఎందుకు చిగిర్చించాలి? తన్ను పశువునుచేసి, గౌరవం పాడుచేసి. చదువు నాశనంచేసి తన్ను ఎందుకు ఆకర్షించేడానికి ప్రయత్నించాలి. ఆమె ఎందుకు యిలా ప్రవర్తించాలి.

మంచిపనులు చేయటంలో పట్టుదల కలిగి వుండటం ఒక సద్గుణం. కాని జీవితం నమ్మి చెడిపోకూడదు. జీవితం తన పదునైనగోళ్లను శరీరంలో గ్రుచ్చి, చీల్చడానికి నిశ్చయించుకుందని కామేశం అవగాహనచేసుకున్నాడు. ఈ ఆత్మవిశ్వాసం అతనిలో వచ్చేక దానికి లొంగిపోవడం మంచిదని నమ్మేడు.

శలవుల్లో కాలేజీ మూసేరు. తాను ఒకడే ఉన్నాడు. తల్లి స్వగ్రామం వెళ్ళిపోయింది. భర్తతో క్రొత్తగా వెళ్ళయి కాపరానికి



వెళ్ళకుండా సుభద్ర యింకా పుట్టింటనే ఉంది. ఆమె దినచర్యలో ఏమార్పూ అతనికి కనిపించలేదు. శలవులు తరువాత పరీక్షలు. ఆ చదువుకే తను ఉండిపోయేడు. కాని ఆ చదువు ప్రేమకలాపంలో పడిందని కామేశానికి తెలిసీకూడా ఊరుకున్నాడు. అంతు కని పెట్టడానికి నిశ్చయించుకున్నాడు. చదువు నాశనంచేయడానికి తలంచేడు. కాని సుభద్రను చూడకుండా ఉండలేకపోయేడు. ఇది ఎవరిదోషం?

సుభద్ర చర్యలు చూస్తుంటే అతనికి ఆమె మీద కోతపుట్టుకొని వస్తూంటుంది. ఆమెను కలిసిన ముద్దుపెట్టుకున్న రోజున అతనిలో అగ్నిపర్వతం బ్రద్దలయింది. పాడుపనిచేసినందుకు ఆ క్షణంలో అక్కడ ఎటువంటి శిక్షను భగవంతుడు కటాక్షించినా, తలవొగ్గి అంగీకరించడానికి సిద్ధపడేడు. వెళ్ళిపోయిన ఆమె ఊరుకుంటే బాగుండును. కాని ఆమె అదే రీతి.

సుభద్ర కొద్దివారాల్లో మొగుడిదగ్గరకు వెళ్ళిపోతుందని వార్త అతను విన్నాక తన మీద హిమాలయం తొలగిపోయిందని భావించేడు. కాని ఆ భావన తాను తిరిగీ కిటికీదగ్గరకు వచ్చి చూసేసరికి అతనిలో ఆ నిశ్చయం మారిపోయేది. కిటికీ తలుపులు తెం

చినా చూడ్డం మానేద్దామనుకున్నాడు, కవ్వించే మాటలు ఆడడం మానేద్దామని భావించేడు. కాని ఈ పట్టుదలంతా సుభద్ర చూపులు ముందు పనిచేయలేకపోయేయి. పట్టుదల, బ్రహ్మచర్యం బూజుపట్టింది.

అప్పుడే కామేశం హోటలునుంచి భోజనంచేసుకొని, తలుపులువేసి, ప్రక్కమీద నడుంవాల్చేడు. తలుపుదగ్గర మెల్లగా గాజులచప్పుడయింది. అతను భీతిచెందలేదు. ఎందుకంటే దారిలో అతను సుభద్ర తమ్ముడినిచూసి, సినిమాకు వెళ్తున్నట్టు తెల్సుకున్నాడు. కాని సుభద్ర వెళ్ళిందా లేదా అనిమాత్రం అతనికి తెలియలేదు. తలుపులు తీసేడు. "చదువు మూలబడిందన్నమాట. మనిషిలోకూడా చాలా మార్పు వచ్చిందే" అంటూ సుభద్ర లోనికి ప్రవేశించింది తీసిన తలుపులు మెల్లగా తన బుజాలతో దగ్గరగా చేర్చి. ఇలాగు సుభద్ర తన్ను ప్రశ్నిస్తుందని తాను కలలోకూడ అనుకోలేదు. కాని ఆమె ప్రశ్నకు 'అలగా.... జవాబిచ్చి పడుకున్నవాడు కూర్చున్నాడు.

"మనిషి బాగా ఎండిపోయేరా" ఆమె ఈప్రశ్న వెయ్యడంలో ఆమె తెలివితేటలు అవగాహం చేసుకున్నాడు.

"ఆరోజు మీరు నన్ను తరువాత వదలిపెట్టినదగ్గరనుంచీ మీమీద ఆగ్రహంపోయి చనువు లావయింది." ఈ ప్రశ్న వేస్తూ మెల్లగా ఆమె తనవ్రేళ్లను అతని జుత్తులోనికి పోనిచ్చేయి.

"సుభద్రా నీవు పాడుపనిచేసి, నన్ను గోతిలో దింపడానికి ప్రయత్నించేవు. నీవు మర్యాదగా తప్పుకొని నన్ను నిందపాలు చేయడానికి తలపెట్టేవు. తిరిగీ సంగతావిలాగు ఏమీ ఎరుగనట్టు ప్రవర్తిస్తూ, తప్పు నాదని మాట్లాడుతున్నావు."

"ఇలాగు మీరు అంటారని నాకు తెలుసు. కాని నేను ఒక్కర్తినే నేరస్థురాలను కాను. బాధ్యతంతా నాదే అన్నట్టు మాటాడుతున్నారు. మీరుకూడా తెలుసుకోవాలి. ఆ రోజు నన్ను సాగనంపడానికి స్టేషనువరకూ వచ్చేరు. మా ఆయన తరఫున మీరు చార్జీ పుచ్చుకున్నారు. రెండు రిక్షాల్లోవస్తుంటే, దారిలో ఒక రిక్షాకు గాలిపోతే మీరు నన్ను మీ రిక్షాలోనికి ఆహ్వానించేరు. ఆ రోజున నా మనస్సు ఎంత బాధపడిందో" అంటూ సుభద్ర దగ్గరగా జరిగింది.

సుభద్ర తగిలీ తగలకుండా, తన మృదుమధుర వ్రేళ్లతో స్పర్శించగానే కామేశాన్ని ఉన్మత్తునిచేసింది. వివాహిత, భర్తతో కాపురంచేస్తున్న స్త్రీ యిలాగు ప్రవర్తించడం తప్పు అని తెలిసినా, ఆ తప్పును చర్చించడానికి తనకు వ్యవధి లేకపోయింది. మంచి చెడ్డల్లో తనబుర్ర యిప్పుడు పనిచేయలేదు. తన ప్రేయసి, ఫిర్యాదుచేసి కపటనాటకం ఆడిన సుభద్రను, పుల్లద్రాక్ష సామెతగా భావించిన సుభద్ర యిప్పుడు తనముందు సాక్షాత్కరించినప్పుడు విడిచిపెట్టడం కష్టం అనిపించింది. విశ్వామిత్రుడు, ఋశ్యశృంగుడు జ్ఞాపకానికి వచ్చేరు.

సుభద్ర నడుంచుట్టూ తనచేతులు పోనిచ్చి ప్రక్కమీద లాక్కున్నాడు. ఆమె బలంగా ప్రతిఘటించలేదు. కొంచెం సిగ్గుతో "తలుపులు వేసారా" యింకా ఏమో మాట్లాడ్డానికి ప్రయత్నించింది. కానీ అంతవరకు అతను రానిస్తేగా. అప్పుడే అతనిప్రక్కను వాలిపోయింది. ఇరువురిలోను పశువు జోరబడింది. కాముకశక్తులకు దాసోహమయ్యేరు. ఆ శక్తుల్లో ఇరువురూ ఓడిపోయేరు. సుభద్ర తృప్తిపొందింది.

నలిగిన నీలిచీరను సర్దుకుంటూ ఆమె లేస్తూ "ఈ సంఘటన్ని మీరు మనసులో ఉంచుకొని నా జీవిత రహదారికి అడ్డు పడకండి."

"సుభద్రా నీ అర్థం......"

"భర్త జబ్బుతో మంచంపట్టేను. జబ్బు కుదిరేక ఆరోగ్యానికి నన్ను వదలేరు. కానీ నా యవ్వనం, నా ఉడుకురక్తం మీకు లొంగిపోయింది. దీన్ని మీరు ఆధారంగా తీసుకొని తిరిగీ ఎప్పుడేనా ప్రయత్నిస్తే యిరువురం లోకంలో అపవాదు పాలవుతాము."

# 'ఏలకో...?'

"మిస్. పారు"

★

ఆరాత్రి ఏలకో
 ప్రియురాలు నవ్వింది.
పలికింది నాయెదలో
నీ హృదయవీణ—
కురిసింది అమృతము
నా శిరసుపైన ॥ఏలకో॥

వీణపై చేతులూ
 చరచరా పోతుంటె
నామనసు బులబులా
 ఉప్పొంగిపోయింది ॥ఏలకో॥

మైమరచి గొంతెత్తి
 మధురముగ పాడేను
నారాణి కిలకిలానవ్వుతూ
 నాప్రక్క చేరింది ॥ఏలకో॥

ఆశతో నారాణి నావేపుచూడగా
 మైకంతొ నాకళ్ళుమూతపడ్డాయి
ఇరువురము ఆరాత్రి
 ఏకమయిపోయేము ॥ఏలకో॥

---

"సుభద్రా! కోరికవుండి నేను చంపుకున్నాను. నీవు నన్ను రెకెత్తించి, తల్లితో ఎందుకు ఫిర్యాదుచేసేవు."

"స్త్రీ మనఃప్రవృత్తి మీకు బోధపడదు. నేను అంతవేగం మీకు లొంగిపోయి, ప్రతిఘటించకపోయినట్టయితే యిప్పుడువచ్చిన కీడు కన్నా ఎక్కువ. ఇక శలవిస్తారా అంటూ ఆమె తలుపుదగ్గర నిలబడి అడిగేసరికి అతను లేచి 'నీ ప్రణయ యాత్ర' ముగిసేముందుగా ఒక ముద్దు" అంటూ ఆమెను ముద్దుపెట్టుకొని సాగనంపేడు.

"సుభద్ర ప్రణయ యాత్ర" ముగిసింది. కామేశం చదువు ప్రారంభమైంది. కాలేజీ తెరిచేరు. సుభద్ర అత్తవారింటికి వెళ్ళింది. కామేశంతల్లి కొడుకుదగ్గరకు చేరింది.